RNI.No. TELTEL/2010/32434

అక్షరాంజలి

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 167 | శనివారం 31 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

TELANGANA RISING 2047

కలిసి ఎదుగుదాం



INVEST TELANGANA GLOBAL SUMMIT 2026

7 | 8 | 9 డిసెంబర్ 2026

భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026 ఈసారి మరింత భారీ స్థాయిలో నిర్వహించబడుతోంది. ఈ సదస్సు ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశ్రమల ప్రముఖులు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు, విధాన నిర్ణేతలు ఒకే వేదిక పైకి రానున్నారు.

ఈ సమ్మిట్ రక్ష ఎక్స్‌పో (Raksha Expo), క్లైమేట్ చేంజ్ కాన్క్లేవ్ ఇండియాజాయ్ (IndiaJoy), స్టార్టప్ షోకేస్, ప్రొడక్ట్ ఎగ్జిబిషన్లు, పాలసీ కాన్క్లేవ్, ఫైర్‌సైడ్ సెషన్లు మరియు తెలంగాణ సంస్కృతి, వారసత్వం మరియు వంటకాలకు సంబంధించిన కార్యక్రమాలను ఒకే గొడుగు కిందకు తెస్తుంది.

RAKSHA EXPO 2026

CLIMATE CHANGE CONCLAVE

IndiaJoy 2026

START UP SHOWCASE

Product Exhibitions

Policy Conclave

Fireside Sessions

Telangana Culture, Heritage and Food

invest.telangana.gov.in

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ బహిరంగ అభిశంసన వాయిదా

ఇంటర్నెట్ డెస్క్:

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ 'బహిరంగ అభిశంసన' కార్యక్రమం రేపటికి వాయిదా పడింది. నేడు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధికారిక నివాసంలో మధ్యాహ్నం 3.30 గంటలకు మాక్ పార్లమెంటు నిర్వహించాలని కాంగ్రెస్ భావించింది. అయితే, నేడు రాజధానిలో ఆగకుండా వర్షం కురుస్తున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని వాయిదా వేసింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ధ్రువీకరించారు. 'బహిరంగ అభిశంసన కార్యక్రమాన్ని రేపు సాయంత్రం 4 గంటలకు నిర్వహించేందుకు నిర్ణయించాము' అని చెప్పారు.జాతీయ మీడియా కథనాల ప్రకారం, మాక్ పార్లమెంటుకు మాజీ లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్ సారథ్యం వహించనున్నారు. మాక్ పార్లమెంటులో అభిశంసన తీర్మానాన్ని ఖర్గే ప్రవేశపెడితే ఎంపీ రాహుల్ గాంధీ ముగింపు ఉపన్యాసం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి తుది రూపు ఇచ్చేందుకు నిన్న ఇండి కూటమి నేతలు సమావేశమయ్యారు. ఓట్ చోరీకి నిరసనగా బహిరంగ అభిశంసన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు ప్రియాంక గాంధీ వాద్రా, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్‌తో పాటు సీనియర్ నేతలు మీరా కుమార్, టీఎంసీ నేత డెరెక్ ఓ బ్రయన్, సమాజ్‌వాదీ పార్టీ నేత హరేంద్ర మలిక్, జేఎంఎం నేత మహువా, సీపీఐ నేత జాన్ బ్రిట్టాస్ తదితరులు పాల్గొన్నారు.రేపు జరగనున్న 'బహిరంగ అభిశంసన'లో ఇండి కూటమి పార్టీల నుంచి ఒక్కో నేత చొప్పున ప్రసంగించనున్నారు. మరోవైపు, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నవంబర్ 1న న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ప్రతిపక్ష పార్టీలు భారీ నిరసన కార్యక్రమాన్ని కూడా చేపట్టనున్నాయి.

బద్రీనాథ్ నుంచి తిరిగి వస్తుండగా గల్లంతైన హెలికాప్టర్

ఇంటర్నెట్ డెస్క్:

ఆధ్యాత్మిక కేంద్రమైన బద్రీనాథ్ దర్శన అనంతరం తిరిగి పయనమైన ఓ హెలికాప్టర్ అదృశ్యమైంది. పైలట్‌తో పాటు ఆరుగురు వ్యక్తులు అందులో ప్రయాణిస్తున్నట్లు ప్రాథమిక సమాచారం. శుక్రవారం మధ్యాహ్నం 2. 15 గంటల సమయంలో బద్రినాథ్ నుంచి బయలుదేరిన హెలికాప్టర్.. ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలోని జోషిమఠ్ సమీపంలో గల్లంతైంది.కాగా.. మంచు తీవ్రంగా కురుస్తున్న కారణంగా హెలికాప్టర్ క్రాష్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఈ ప్రమాదంపై జోషిమఠ్ మెజిస్ట్రేట్ చంద్రశేఖర్ వశిష్ఠ స్పందించారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే.. ఆర్మీ, ఎస్‌డీఆర్ఎఫ్, స్థానిక పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని హెలికాప్టర్ కోసం గాలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రమాదానికి గల కారణాలు, బాధితుల వివరాలు ఇంకా తెలియరాలేదన్నారు. కాగా.. గతేడాది జూన్‌లో కూడా కేదార్‌నాథ్ సమీపంలోని అడవుల్లో ఓ హెలికాప్టర్ అదృశ్యమైన ఘటనలో ఏడుగురు మృతి చెందారు.

రేవంత్ ప్రభుత్వాన్ని కూల్చే వరకు తిరుగుతా.. ఈటల సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,

జవహర్‌నగర్ డంపింగ్ యార్డును తరలించాలంటూ ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన పాదయాత్ర కొనసాగుతోంది. ఈ సందర్భంగా పాదయాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎంపీ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ ప్రభుత్వాన్ని కూల్చే వరకు తిరుగుతానని స్పష్టం చేశారు. 'నేను డంప్ యార్డు తీసేయాలని పాదయాత్ర చేస్తుంటే ఈటల రాజేందర్ పనిలేక తిరుగుతున్నారంటూ కాంగ్రెస్ నాయకులు అంటున్నారట.. ఈ డంప్ యార్డ్‌ను తొలిగించే వరకు మాత్రమే కాదు.. మీ ప్రభుత్వాన్ని కూల్చే వరకు తిరుగుతా' అంటూ వ్యాఖ్యానించారు.జవహర్‌నగర్ డంపింగ్ యార్డు రీసైకిల్ కోసం ఎంత ఖర్చవుతుందో డీపీఆర్ చేసి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎంపీ కోరారు. ప్రధాని నరేంద్ర నరేంద్ర మోదీని ఒప్పించి అవసరమైన డబ్బులను తీసుకొస్తామని ప్రకటించారు. అలా తీసుకురాలేకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటా అంటూ ఎంపీ ఈటల రాజేందర్ ఛాలెంజ్ విసిరారు. కాగా.. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలంటూ ఈనెల 27న ఏదులాబాద్‌లోని శ్రీరంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ పాదయాత్రను మొదలుపెట్టారు. ఈ డంపింగ్ యార్డు వల్ల వెలువడే కాలుష్యంతో చుట్టుపక్కల గ్రామాలు, కాలనీల ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోందని తెలిపారు. గాలి, భూగర్భ జలాలు కలుషితమయ్యాయని.. వెంటనే డంపింగ్ యార్డును తొలగించాలని ఎంపీ డిమాండ్ చేశారు.

అలాంటి శారీరక సంబంధం అత్యాచారం కాదు: సుప్రీంకోర్టు కీలక తీర్పు

న్యూఢిల్లీ,

పరస్పర అంగీకారంతో కొనసాగిన శారీరక సంబంధాన్ని బంధం విఫలమైన తర్వాత అత్యాచారంగా పరిగణించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రేమ సంబంధం లేదా వివాహ బంధం కొనసాగిన సమయంలో ఇరువురి అంగీకారంతో జరిగిన శారీరక సాన్నిహిత్యాన్ని అత్యాచారంగా పేర్కొనలేమని తేల్చి చెప్పింది. బంధం ముగిసిందన్న కారణంతో దానిని నేరంగా మార్చడం సరికాదని అభిప్రాయపడింది. ఈ మేరకు జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం కీలక తీర్పునిచ్చింది. కేరళకు చెందిన సంతోశ్ కుమార్ అనే వ్యక్తిపై నమోదైన అత్యాచారం, మోసం కేసు నుంచి అతనికి విముక్తి కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది.విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇరువురి మధ్య బంధం సజావుగా కొనసాగుతున్న సమయంలో జరిగిన శారీరక సాన్నిహిత్యాన్ని, ఆ బంధం ముగిసిన తర్వాత అత్యాచారంగా చిత్రీకరించడం చట్టపరంగా సమర్థనీయం కాదని పేర్కొంది. కేవలం సంబంధం విఫలమైందనే కారణంతో గతంలో ఇచ్చిన అంగీకారాన్ని నేరంగా పరిగణించలేమని తెలిపింది. మొదటి నుంచే మోసం చేసి, తప్పుడు హామీలతో శారీరక బంధానికి అంగీకారం పొందిన సందర్భాలను ఇలాంటి కేసులతో పోల్చకూడదని స్పష్టం చేసింది. బలవంతం, లైంగిక హింస, అంగీకారాన్ని మోసపూరితంగా పొందడం వంటి అంశాలు ఉంటే వాటిని తీవ్రంగా పరిగణించాల్సిందేనని స్పష్టం చేసింది.సంబంధాలు విఫలమైన ప్రతిసారీ క్రిమినల్ కేసులు నమోదు చేయడం వల్ల అత్యాచారం వంటి తీవ్రమైన నేరాల ప్రాధాన్యం తగ్గే ప్రమాదం ఉందని ధర్మాసనం హెచ్చరించింది. ఈ తీర్పు ద్వారా పరస్పర అంగీకార సంబంధాలు, నిజమైన లైంగిక నేరాల మధ్య స్పష్టమైన వ్యత్యాసాన్ని గుర్తించాలని సుప్రీంకోర్టు సూచించింది.

రూ.50 వేల కోట్ల విలువైన భూములు కాజేసే కుట్ర..

మియాపూర్ భూముల వివాదాన్ని గత ప్రభుత్వం పట్టించుకోలేదు

కేసీఆర్, ఆయన అనుచరులు కలిసి భూములు కొల్లగొట్టే ప్రయత్నం

సుప్రీంలో బలమైన వాదనలు వినిపించి భూములను కాపాడాం

అవసరమైతే భూములను వేలం వేసి పేదల కోసం ఖర్చు చేస్తాం

ఐఎమ్‌జీ భూముల అంశంలోనూ కోర్టుల్లో బలంగా వాదనలు వినిపించాం

గత ప్రభుత్వంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫైర్

ఢిల్లీ,

మియాపూర్ భూముల విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(శుక్రవారం) మీడియాతో మాట్లా డుతూ.. రూ.50వేల కోట్ల విలువైన భూములు కాజేయాలని చూశారని ఆరోపించారు. మియాపూర్ భూముల వివాదాన్ని గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కేసీఆర్, ఆయన అనుచరులు కలిసి భూములు కొల్లగొట్టే ప్రయత్నం చేశారన్నారు. మియాపూర్‌లో 550 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలని చూశారని ఆరోపణలు గుప్పించారు. సుప్రీంలో బలమైన వాదనలు వినిపించి భూములను కాపాడామన్నారు. సుప్రీం తీర్పు రాగానే భూములను స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశించామని చెప్పారు. అవసరమైతే భూములను వేలం వేసి పేదల కోసం ఖర్చు చేస్తామని వెల్లడించారు. ఐఎమ్‌జీ భూముల అంశంలోనూ కోర్టుల్లో బలంగా వాదనలు వినిపించామని ముఖ్యమంత్రి అన్నారు. దీనిపై సుప్రీంకోర్టులో ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చిందని తెలిపారు. మంచిరేవులలోని 143 ఎకరాల ప్రభుత్వ



భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు కేటీఆర్ ప్రయత్నించారని ఆరోపించారు. ఈ అంశంపైనా కోర్టుల్లో కొట్లాడి భూములను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇందులో 50ఎకరాలు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు కేటాయించినట్లు వివరించారు. తాము అధికారంలోకి వచ్చాక కబ్జాకోరల్లో చిక్కుకున్న ప్రభుత్వ భూములను కాపాడుతున్నామని సీఎం తెలిపారు.కంచె గచ్చిబౌలి, మామిడిపల్లి భూములను కొట్టేసేందుకు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తే న్యాయపోరాటంలో గెలిచామని సీఎం అన్నారు. గుర్రంగూడ అటవీ భూములను కేటీఆర్ అనుచరులు కబ్జాకు ప్రయత్నిస్తే సుప్రీం కోర్టులో పోరాడామని తెలిపారు. ప్రభుత్వం పోరాటంతో అది అటవీ భూమి అని సుప్రీం కోర్టు తెల్చి చెప్పిందని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 400 ఎకరాల అటవీ భూమిని బీఆర్ఎస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేకు నజరానాగా అప్పగిస్తే సుప్రీం కోర్టులో పోరాడి రక్షించామని చెప్పుకొచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీఆర్ఎస్ నాయకుల భూ ఆక్రమణలను అడ్డుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 3 ఏళ్లలో రూ.1.50 లక్షల కోట్ల విలువైన భూములను రక్షించామన్నారు. వనరుల సమీకరణకు నియమించిన మంత్రివర్గం ఉపసంఘం ఈ భూముల విక్రయం ద్వారా వచ్చే నిధులతో చేపట్టే అభివృద్ధి పనులపై అధ్యయనం చేస్తుందని రేవంత్ వెల్లడించారు. హరీశ్ రావు మామ హనుమంత రావు కబ్జా పెట్టిన భూములను సర్వే చేయకుండా అధికారులను అడ్డుకుంటున్నారని.. కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారన్నారు. భూముల ఆక్రమణపై ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు అనేక తప్పుడు ఆరోపణలు చేశారని మండిపడ్డారు. శాసనసభలో చర్చించి చర్యలకు దిగితే తేలు కుట్టిన దొంగల్లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మియాపూర్ భూములపై ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తే బీఆర్ఎస్ నాయకులు ఎందుకు స్పందించడం లేదని రేవంత్ ప్రశ్నించారు. కనీసం రెవెన్యూ అధికారులను ఎందుకు అభినందించడం లేదని నిలదీశారు. పద్మాలయ స్టూడియో, ల్యాంకో భూములపై ఉమ్మడి రాష్ట్రంలో కేసులు వేసిన కేసీఆర్, హరీశ్ రావు.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు వాటిని స్వాధీనం చేసుకోలేదని అడిగారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరిపై కేసులు వేశారో వారితో కేసీఆర్, హరీశ్ రావు లాలూచీ పడ్డారని ఆరోపించారు. మియాపూర్ భూములపై ఇప్పటికైనా కుట్రలు మానాలని సీఎం హితవుపలికారు. మియాపూర్ భూముల విక్రయంతో వచ్చే నిధులను విద్యాభివృద్ధికి వినియోగిస్తామన్నారు. వాళ్ల భూముల ఆక్రమణలపై చర్చించేందుకు అసెంబ్లీకి రావాలని సీఎం డిమాండ్ చేశారు. రెండు గ్రామాల మధ్య వివాదాన్ని కేసీఆర్ తనకు అనుకూలంగా మలుచుకున్నారన్నారు. అక్కడి ఆక్రమణలను తేల్చి శ్రీకాంతాచారి అమరవీరుల కాలనీ నిర్మిస్తామని ప్రకటించారు. కేసీఆర్, కేటీఆర్ ఇప్పటికైనా బుద్ధి మార్చుకుని, ఆక్రమణలు చేయడం మానుకోవాలన్నారు. వాళ్ల ఆక్రమణలకు వ్యతిరేకంగా కోర్టులు తీర్పులు ఇస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

రైతుల ఖాతాల్లోకి పీఎం-కిసాన్ 24వ విడత నిధులు.. 9.34 కోట్ల మందికి రూ.18,680 కోట్లు!

ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్‌లోని బనస్కాంత జిల్లా భీల్డి వేదికగా ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (ూవీ-ఖఆూచీ) 24వ విడత నిధులను అధికారికంగా విడుదల చేశారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (ణదీ) ద్వారా దేశవ్యాప్తంగా అర్హులైన రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి ఈ సొమ్ము జమ అయింది. దేశవ్యాప్తంగా మొత్తం 9.34 కోట్ల మంది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరింది. ఈ విడత కింద మొత్తం రూ. 18,680 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ప్రతీ అర్హత కలిగిన రైతు ఖాతాలో ఉచితంగా రూ. 2,000 చొప్పున సాయం ట్రాన్స్ ఫర్ చేశారు.ఈ విడతలో భాగంగా ఒక్క గుజరాత్ రాష్ట్రంలోనే 52.33 లక్షలకు పైగా రైతు కుటుంబాలకు రూ.1,051 కోట్లకు పైగా ఆర్థిక సాయం అందింది. ఈ పథకం ద్వారా ఏటా ప్రతి రైతు కుటుంబానికి రూ. 6,000 చొప్పున మూడు విడతల్లో (విడతకు రూ. 2,000) ఆర్థిక సాయం అందజేస్తారు. ఇప్పటివరకు దాఖలైన 24 విడతల ద్వారా దేశవ్యాప్తంగా రైతులకు రూ. 4.65 లక్షల కోట్లకు పైగా నిధులు నేరుగా చేరాయి.

మూసీ ప్రక్షాళనకు మేము వ్యతిరేకం కాదు: రాంచందర్ రావు

గాంధీ సరోవరం పేరిట పేదల ఇళ్లు కూల్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్న రాంచందర్ రావు

కాంగ్రెస్ పార్టీ తమపై తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ

విపక్షాల 'మాక్ పార్లమెంట్' ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శ

మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును బీజేపీ అడ్డుకుంటోందని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనను తమ పార్టీ వ్యతిరేకించడం లేదని, అయితే 'గాంధీ సరోవరం' పేరిట పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈరోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడారు. పేదల ఇళ్లకు ఎలాంటి నష్టం జరగకుండా మూసీని శుభ్రపరిచే ప్రణాళికలు ప్రభుత్వం సిద్ధం చేయాలని సూచించారు. ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఇవ్వడానికి నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం, మూసీ ప్రక్షాళన పేరుతో వేల కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధమవ్వడం విచిత్రంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ఆయన ప్రశ్నించారు.ఢిల్లీలో విపక్షాలు తలపెట్టిన 'మాక్ పార్లమెంట్'పైనా రాంచందర్ రావు తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ నేతలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో యూపీఏ హయాంలో ములాయం సింగ్ యాదవ్ నాయకత్వంలో మాక్ పార్లమెంట్ నిర్వహిస్తే, దాన్ని ఎందుకు నిర్వహిస్తున్నారని సోనియా గాంధీ ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేశారు. పార్లమెంట్‌ను ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించిన కాంగ్రెస్ నేత, మాజీ స్పీకర్ మీరా కుమార్ విషయాన్ని ప్రస్తావిస్తూ... ఇప్పుడు అదే కాంగ్రెస్ నేతలు రాజకీయ స్వలాభం కోసం ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

నవంబర్ 30న ఏపీ, తెలంగాణ ఓటర్ల తుది జాబితా.. మళ్లీ మారిన షెడ్యూల్

ఏపీ, తెలంగాణలో మళ్లీ మారిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ షెడ్యూల్

రెండు రాష్ట్రాల్లోనూ నవంబర్ 30న ఓటర్ల తుది జాబితా వెల్లడి

సీఈవోల విజ్ఞప్తి మేరకు షెడ్యూల్‌ను మార్చిన కేంద్ర ఎన్నికల సంఘం

తెలంగాణలో నవంబర్ 26, ఏపీలో నవంబర్ 20 వరకు పొడిగించిన అభ్యంతరాల గడువు

తెలంగాణలో 2.59 కోట్లు, ఏపీలో 42.55 లక్షల ఓటర్ల పేర్లకు తుది జాబితాలో చోటు

రెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ూ×=) కార్యక్రమ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) మరోసారి మార్పు చేసింది. రెండు రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారుల (సీఈవోలు) విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. తాజా మార్పులతో రెండు రాష్ట్రాల్లోనూ ఓటర్ల తుది జాబితా నవంబర్ 30వ తేదీన ప్రచురితం కానుంది.ఈ మేరకు ఎన్నికల సంఘం రెండు రాష్ట్రాల సీఈవోలకు వేర్వేరుగా సమాచారం అందించింది. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులపై వచ్చిన క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి సంబంధించిన గడువును తెలంగాణలో నవంబర్ 26 వరకు, ఆంధ్రప్రదేశ్‌లో నవంబర్ 20 వరకు పొడిగించింది. వాస్తవానికి పాత షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నవంబర్ 9న, ఆంధ్రప్రదేశ్‌లో అక్టోబర్ 30నే తుది జాబితా విడుదల కావాల్సి ఉంది. అయితే, క్షేత్రస్థాయిలో ప్రక్రియ ఇంకా పూర్తి కాకపోవడంతో సీఈవోల అభ్యర్థన మేరకు ఈసీ గడువును పొడిగించింది.సవరించిన షెడ్యూల్ వివరాలను క్షేత్రస్థాయి అధికారులందరికీ తెలియజేయాలని, మీడియా ద్వారా ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని ఈసీ తమ ఆదేశాల్లో స్పష్టం చేసింది. అదేవిధంగా మార్పు చేసిన షెడ్యూల్ గురించి రాజకీయ పార్టీలకు కూడా రాతపూర్వకంగా సమాచారం అందించాలని సూచించింది.

గణాంకాల వివరాలు

ప్రత్యేక సవరణ ప్రక్రియ ప్రారంభానికి ముందు తెలంగాణలో 3,38,26,448 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,64,87,213 మంది మాత్రమే తమ వివరాలను నమోదు చేసుకున్నారు. మిగిలిన 73,39,235 మంది ఓటర్లను వలస వెళ్లినవారు, మరణించినవారు, చిరునామా మారినవారు, నకిలీ ఓట్ల (ూూణణ) కేటగిరీ కింద గుర్తించి డ్రాఫ్ట్ జాబితా నుంచి తొలగించారు.అక్టోబర్ 29 నాటికి అందిన సమాచారం ప్రకారం.. తెలంగాణలో జారీ చేసిన 92,88,188 నోటీసులకు గానూ 92,81,189 నోటీసులు ఓటర్లకు అందజేశారు. వీటిలో 92,08,443 నోటీసులపై విచారణ పూర్తయింది. ఇప్పటివరకు మొత్తం 2,59,22,684 మంది ఓటర్ల పేర్లను తుది జాబితాలో చేర్చడానికి అధికారులు ఆమోదం తెలిపారు. వీరిలో 59,31,395 మంది ఓటర్ల విషయంలో ఉన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించారు. మరో 30,64,168 మందిని 2002 నాటి జాబితా నుంచి మ్యాపింగ్ చేశారు. విచారణ అనంతరం 50,690 మంది ఓటర్లు జాబితాలో చేరడానికి అర్హులు కారని అధికారులు తేల్చారు.ఇక, ఆంధ్రప్రదేశ్ విషయానికొస్తే.. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి 44,28,858 నోటీసులపై విచారణ పూర్తయింది. వీరిలో 42,55,630 మంది ఓటర్ల పేర్లను తుది జాబితాలో చేర్చడానికి ఆమోదం లభించింది. పరిశీలన తర్వాత 1,73,662 మంది ఓటర్లు జాబితాలో చోటు దక్కించుకోవడానికి అర్హులు కారని అధికారులు నిర్ధారించారు.



TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

ఆదాబ్ హైదరాబాద్

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 167 | శనివారం 31 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



రూ.50 వేల కోట్ల
విలువైన భూములు కాజేసే కుట్ర..

- మియాపూర్ భూముల వివాదాన్ని గత ప్రభుత్వం పట్టించుకోలేదు
- కేసీఆర్, ఆయన అనుచరులు కలిసి భూములు కొల్లగొట్టే ప్రయత్నం
- సుప్రీంలో బలమైన వాదనలు వినిపించి భూములను కాపాడాం
- అవసరమైతే భూములను వేలం వేసి పేదల కోసం ఖర్చు చేస్తాం
- ఐఎమ్‌జీ భూముల అంశంలోనూ కోర్టుల్లో బలంగా వాదనలు వినిపించాం
- గత ప్రభుత్వంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫైర్

మియాపూర్ భూముల విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(శుక్రవారం) మీడియాతో మాట్లా డుతూ.. రూ.50వేల కోట్ల విలువైన భూములు కాజేయాలని చూశారని ఆరోపించారు. మియాపూర్ భూముల వివాదాన్ని గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కేసీఆర్, ఆయన అనుచరులు కలిసి భూములు కొల్లగొట్టే ప్రయత్నం చేశారన్నారు.

మియాపూర్‌లో 550 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు ప్రైవేట్ వ్యక్తులకు



అప్పగించాలని చూశారని ఆరోపణలు గుప్పించారు. సుప్రీంలో బలమైన వాదనలు వినిపించి భూములను కాపాడామన్నారు. సుప్రీం తీర్పు రాగానే భూములను స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశించామని చెప్పారు. అవసరమైతే భూములను వేలం వేసి పేదల కోసం ఖర్చు చేస్తామని వెల్లడించారు. ఐఎమ్‌జీ భూముల అంశంలోనూ కోర్టుల్లో బలంగా వాదనలు వినిపించామని ముఖ్యమంత్రి అన్నారు. దీనిపై సుప్రీంకోర్టులో ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చిందని తెలిపారు. మంచిరేవులలోని 143 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు కేటీఆర్ ప్రయత్నించారని ఆరోపించారు. ఈ అంశంపైనా కోర్టుల్లో కొట్లాడి భూములను స్వాధీనం చేసుకున్నామన్నారు.



సీఈసీ జ్ఞానేశ్ కుమార్ బహిరంగ
అభిశంసన వాయిదా

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ 'బహిరంగ అభిశంసన' కార్యక్రమం రేపటికి వాయిదా పడింది. నేడు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధికారిక నివాసంలో మధ్యాహ్నం 3.30 గంటలకు మాక్ పార్లమెంటు నిర్వహించాలని కాంగ్రెస్ భావించింది. అయితే, నేడు రాజధానిలో ఆగకుండా వర్షం కురుస్తున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని వాయిదా వేసింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ధ్రువీకరించారు. 'బహిరంగ అభిశంసన కార్యక్రమాన్ని రేపు సాయంత్రం 4 గంటలకు నిర్వహించేందుకు నిర్ణయించాము' అని చెప్పారు.



బద్రీనాథ్ నుంచి తిరిగి వస్తుండగా
గల్లంతైన హెలికాప్టర్

ఆధ్యాత్మిక కేంద్రమైన బద్రీనాథ్ దర్శన అనంతరం తిరిగి పయనమైన ఓ హెలికాప్టర్ అదృశ్యమైంది. పైలట్‌తో పాటు ఆరుగురు వ్యక్తులు అందులో ప్రయాణిస్తున్నట్లు ప్రాథమిక సమాచారం. శుక్రవారం మధ్యాహ్నం 2. 15 గంటల సమయంలో బద్రినాథ్ నుంచి బయలుదేరిన హెలికాప్టర్.. ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలోని జోషిమఠ్ సమీపంలో గల్లంతైంది.

రేవంత్ ప్రభుత్వాన్ని కూల్చే వరకు
తిరుగుతా.. ఈటల సంచలన వ్యాఖ్యలు



జవహర్‌నగర్ డంపింగ్ యార్డును తరలించాలంటూ ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన పాదయాత్ర కొనసాగుతోంది. ఈ సందర్భంగా పాదయాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎంపీ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ ప్రభుత్వాన్ని కూల్చే వరకు తిరుగుతానని స్పష్టం చేశారు. 'నేను డంప్ యార్డు తీసేయాలని పాదయాత్ర చేస్తుంటే ఈటల రాజేందర్ పనిలేక తిరుగుతున్నారంటూ కాంగ్రెస్ నాయకులు అంటున్నారట.. ఈ డంప్ యార్డ్‌ను తొలిగిం చే వరకు మాత్రమే కాదు.. మీ ప్రభుత్వాన్ని కూల్చే వరకు తిరుగుతా' అంటూ వ్యాఖ్యానించారు.



అలాంటి శారీరక సంబంధం అత్యాచారం కాదు: సుప్రీంకోర్టు కీలక తీర్పు

వార్త 2లో

రైతుల ఖాతాల్లోకి పీఎం-
కిసాన్ 24వ విడత నిధులు.. 9.34 కోట్ల మందికి రూ.18,680



ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్‌లోని బనస్కాంత జిల్లా థీల్డి వేదికగా ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (ప్రవీ-ఖxఖూచీ) 24వ విడత నిధులను అధికారికంగా విడుదల చేశారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (ణదీ) ద్వారా దేశవ్యాప్తంగా అర్హులైన రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి ఈ సొమ్ము జమ అయింది.

మూసీ ప్రక్షాళనకు మేము
వ్యతిరేకం కాదు: రాంచందర్ రావు



మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును బీజేపీ అడ్డుకుంటోందని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనను తమ పార్టీ వ్యతిరేకించడం లేదని, అయితే 'గాంధీ సరోవరం' పేరిట పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈరోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడారు. పేదల ఇళ్లకు ఎలాంటి నష్టం జరగకుండా మూసీని శుభ్రపరిచే ప్రణాళికలు ప్రభుత్వం సిద్ధం చేయాలని సూచించారు.

నవంబర్ 30న ఏపీ, తెలంగాణ ఓటర్ల తుది జాబితా..
మళ్లీ మారిన షెడ్యూల్

- ఏపీ, తెలంగాణలో మళ్లీ మారిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ షెడ్యూల్
- రెండు రాష్ట్రాల్లోనూ నవంబర్ 30న ఓటర్ల తుది జాబితా వెల్లడి
- సీఈవోల విజ్ఞప్తి మేరకు షెడ్యూల్‌ను మార్చిన కేంద్ర ఎన్నికల సంఘం
- తెలంగాణలో నవంబర్ 26, ఏపీలో నవంబర్ 20 వరకు పొడిగించిన అభ్యంతరాల గడువు
- తెలంగాణలో 2.59 కోట్లు, ఏపీలో 42.55 లక్షల ఓటర్ల పేర్లకు తుది జాబితాలో చోటు



రెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) మరోసారి మార్పు చేసింది. రెండు రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారుల (సీఈవోలు) విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. తాజా మార్పులతో రెండు రాష్ట్రాల్లోనూ ఓటర్ల తుది జాబితా నవంబర్ 30వ తేదీన ప్రచురితం కానుంది.ఈ మేరకు ఎన్నికల సంఘం రెండు రాష్ట్రాల సీఈవోలకు వేర్వేరుగా సమాచారం అందించింది. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులపై వచ్చిన క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి సంబంధించిన గడువును తెలంగాణలో నవంబర్ 26 వరకు, ఆంధ్రప్రదేశ్‌లో నవంబర్ 20 వరకు పొడిగించింది.

RNI.No. TELTEL/2010/32434
ఆవేదన పత్రిక
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

గోడల్ని ఛేదిద్దాం



ఒక తరం తన భవిష్యత్తు గురించి ప్రశ్నిస్తున్నప్పుడు, ఆ ప్రశ్నలకు సమాధానాలు వెతకాల్సిన బాధ్యత ఆ తరానిదే కాదు, మొత్తం సమాజానిది. చదువుకున్నా ఉద్యోగం దొరుకుతుందనే భరోసా లేనప్పుడు, ప్రతిభ ఉన్నా అవకాశాలు సమానంగా అందనప్పుడు, అభిప్రాయాన్ని వ్యక్తం చేయడమే సమస్యగా మారినప్పుడు యువత అసంతృప్తికి లోను కాదా! ఇలా ఎందుకు అవుతున్నది, దీనికి కారణాలు ఏమిటి అని ఆలోచించదా, బాధ్యత వహించవలసిన వ్యవస్థలను ప్రశ్నించదా? యువత ఆందోళనలను ఆవేశం అని కొట్టిపారేయాలా, లేక అవి బయటపెడుతున్న సామాజిక వాస్తవాలను పరిశీలించాలా? యువత భవిష్యత్తు గురించి మాట్లాడటం అంటే వారి ఆశలను ఎత్తిపట్టడమే మాత్రమే కాదు; ఆ ఆశలకు అడ్డుగా నిలుస్తున్న వ్యవస్థల జవాబుదారీతనం గురించి నిలదీయడం కూడా.ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్న జెన్-జీ (+వఅ) ఉద్యమాలు ముందుకు తెచ్చిన ప్రశ్నలు అనేకం విజయమే జీవిత లక్ష్యమని బోధించే సమాజంలో, ఆ విజయానికి అవసరమైన అవకాశాలు అందరికీ సమానంగా ఉన్నాయా? కులం, వర్గం, లింగం, ప్రాంతం, ఆర్థిక స్థితి ఒక వ్యక్తి భవిష్యత్తును ఎంతవరకు నిర్ణయిస్తున్నాయి? కొద్దిమంది సాధించిన విజయాలను చూపించి మొత్తం యువతరం అవకాశాల ప్రపంచంలో జీవిస్తోందని చెప్పగలమా? యువత ప్రశ్నల వెనుక ఉన్న సామాజిక వైరుధ్యాలను గుర్తించకుండా వారి అసంతృప్తిని అర్థం చేసుకోవడం సాధ్యం కాదు. అవినీతి, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, రాజకీయ జవాబుదారీతనం, పౌరహక్కులపై పరిమితులు వంటి అంశాలపై యువత వ్యక్తం చేస్తున్న అసంతృప్తిని కేవలం తాత్కాలిక ఆవేశంగా చూడలేం. అయితే అన్ని ఉద్యమాలకూ ఒకే స్వభావం, ఒకే లక్ష్యం ఉండవు. వాటి వెనుక ఉన్న నిర్దిష్ట సామాజిక, రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకోవాలి. ఈ మొత్తం క్రమంలో సాహిత్యానికి ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉంది. ూశ్రీంశీ =ఱఎ – ఎక్కడ తగ్గాలో కాంగ్రెస్ గ్రహిస్తేనే.. సాహిత్యం సమాజాన్ని ప్రతిబింబించడమే కాదు, మనకు అలవాటైన సామాజిక వాస్తవాలను కొత్తగా చూడటానికి కూడా సహాయపడుతుంది. మనిషి ఆకలి, అవమానం, భయం, ప్రేమ, ఆశ, తిరుగుబాటు వ్యక్తిగత అనుభవాలే అయినప్పటికీ, వాటి వెనుక సామాజిక సంబంధాలు, అధికార వ్యవస్థలు, అసమానతలు పని చేస్తుంటాయి. వాటిని గుర్తించి వాటి పనితీరును లోతుగా అర్థం చేసుకొనటానికి సాహిత్యం సమర్థవంతంగా ఉపకరిస్తుంది. అయితే సాహిత్యాన్ని ఏదో ఒక సిద్ధాంతానికి ప్రచార సాధనంగా పరిమితం చేయడం కూడా సరైంది కాదు. సాహిత్యం ప్రజా సమూహాలమధ్య జరిగే అనేక భావరీతుల సంఘర్షణను ప్రతిఫలించాలి. దాని పని సిద్ధంగా ఉన్న సమాధానాలను ప్రకటించడం కాదు; ప్రశ్నించడానికి, అనుభవాలను విశ్లేషించడానికి, మన నమ్మకాలను పునఃపరిశీలించడానికి అవసరమైన స్వేచ్ఛను కల్పించడం. సమాజంలో అందరి అనుభవాలు సాహిత్యంలోకి రావాలి. సకల సమూహాల భాషకు గుర్తింపు సాహిత్య గౌరవం లభించాలి. కొన్ని సముదాయాల బాధను వ్యక్తిగత సమస్యగా పక్కన పెట్టడం గాక మొత్తం జాతి సమస్యగా చర్చించాలి. కులం, వర్గం, లింగం, మతం, ప్రాంతం ఆధారంగా ఏర్పడే అసమానతలు మనుషుల జీవితాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయో ఆలోచించాలి. అంచులకు నెట్టబడిన ప్రజల అనుభవాలకు సాహిత్యంలో స్థానం కల్పించడం కేవలం కొత్త విషయాలను పరిచయం చేయడం కాదు, సమాజాన్ని అర్థం చేసుకునే మన దృష్టినే విస్తరించడం. భిన్నమైన గొంతుకలు వినిపించినప్పుడే సాహిత్యం ప్రజాస్వామిక సంభాషణకు నిజమైన వేదిక కాగలదు. ఆ సంభాషణలో భిన్న అభిప్రాయాలకు చోటుండాలి. మనకు నచ్చని అభిప్రాయాలను కూడా ఆధారాలతో, తర్కంతో ఎదుర్కొనే సంస్కృతి పెరగాలి. డిజిటల్ మాధ్యమాలు యువతకు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, సమాచారాన్ని పంచుకోవడానికి, సమూహాలుగా ఏర్పడడానికి కొత్త అవకాశాలను కల్పించాయి. ూశ్రీంశీ =ఱఎ – పౌరులే ప్రథమం ఫలితాలే ప్రధానం అధికారిక కథనాలను ప్రశ్నించడం, నిర్లక్ష్యానికి గురైన అనుభవాలను వెలుగులోకి తీసుకురావడం సాధ్యమైంది. కానీ సమాచార వేగం విమర్శనాత్మక ఆలోచనకు ప్రత్యామ్నాయం కాదు. తప్పుడు సమాచారం, ద్వేషపూరిత ప్రచారం, ఆన్‌లైన్ వేధింపులు, భిన్నాభిప్రాయాలపట్ల అసహనం డిజిటల్ ప్రపంచంలో స్వేచ్ఛకు కొత్త సవాళ్లుగా నిలుస్తున్నాయి. ఒక అసత్య కథనాన్ని అనేకమంది పంచుకున్నంత మాత్రాన అది నిజం కాదు. అందుకే భావప్రకటనా స్వేచ్ఛతోపాటు సమాచారాన్ని పరిశీలించే వివేచన, ఇతరుల హక్కులను గౌరవించే బాధ్యత కూడా అవసరం. ఈ వివేచనను పెంపొందించడంలో విద్య పాత్ర కీలకం. విద్యార్థులు పరీక్షల్లో విజయం సాధించి ఉద్యోగం సంపాదించడమే విద్యకు అంతిమ లక్ష్యమైతే, సమాజాన్ని అర్థం చేసుకోవడానికి, అన్యాయాన్ని ప్రశ్నించడానికి, ప్రజాస్వామిక పౌరులుగా ఎదగడానికి అవసరమైన స్థలం సంకుచితమవుతుంది. అధిక ఫీజులు, విద్యాసంస్థల్లో వసతుల కొరత, బోధనలో నాణ్యత సమస్యలు, పరీక్షా వ్యవస్థలో అక్రమాలు, ఉపాధి అవకాశాల అనిశ్చితి విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్నాయి. వీటిని వ్యక్తిగత సమస్యలుగా చూడటం వల్ల వాటి వెనుక ఉన్న విద్యా విధానాలు, వనరుల పంపిణీ, ప్రభుత్వ బాధ్యత వంటి అంశాలు మరుగునపడతాయి. విద్యార్థుల భవిష్యత్తు గురించి చర్చించాలంటే వారి కలలను వినడంతోపాటు, ఆ కలలు సాకారం కావడానికి అవసరమైన సామాజిక పరిస్థితులను కూడా పరిశీలించాలి. సంస్కృతి విషయంలోనూ ఇలాంటి పరిశీలనలే అవసరం. సంస్కృతిని ఎవరు నిర్వచిస్తున్నారు?

మరోసారి ఉద్యోగులపై వేటు వేయనున్న అమెజాన్

వాషింగ్టన్ :

ప్రముఖ ఇ – కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్‌ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్‌ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం



పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్చ్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వండరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ: ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం

న్యూఢిల్లీ:

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'డ్యూడ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ-పేపర్ చందా ఈ-పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా ర్కెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గుదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.



RNI.No. TELTEL/2010/32434
ఆవేదన పత్రిక
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు భేష్..

ఎంఎస్ఎంఇలకు మద్దతును పెంచాయి

రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు

ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస

న్యూఢిల్లీ :

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంకిల కంటే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి." అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి." అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఒ స్వరూప్ కుమార్ సాహా పేర్కొన్నారు.



ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ కర్టెన్ రైజర్‌లో ఢిల్లీ రమేష్

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ఢిల్లీ రమేష్



పాల్గొన్నారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, పారిశ్రామిక అభివృద్ధి, ప్రభుత్వ ప్రోత్సాహకాలు వంటి అంశాలపై ఎంపీలు , మంత్రులతో కలిసి ఈ కార్యక్రమంలో చర్చించారు. రాష్ట్రాన్ని దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన కర్టెన్ రైజర్ కార్యక్రమం సమ్మిట్‌కు ప్రాథమిక వేదికగా నిలిచింది.

చిన్నారి సాత్వికను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



?(నడికూడ – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 30, 2026)

?నడికూడ మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు వీర్ల కుమార్, మౌనిక దంపతుల కుమార్తె సాత్విక నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ (ఒడి బియ్యం/పట్టుపంచెల) వేడుక పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై చిన్నారి సాత్వికను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు శుభభావనలు వ్యక్తం చేశారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యూత్ నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జవహర్ నగర్ డంపింగ్ యార్డ్‌ను తక్షణమే తొలగించాలి: డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు



?(పరకాల – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 30, 2026)

?జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర ఆరోగ్య, పర్యావరణ సమస్యలను పరిష్కరించి, ప్రజల ప్రాణాలను కాపాడాలనే ప్రధాన డిమాండ్‌తో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ చేపట్టిన పాదయాత్రకు పరకాల నియోజకవర్గ బీజేపీ నాయకులు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. ఈ పాదయాత్రలో పరకాల నియోజకవర్గ బీజేపీ నాయకుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు పాల్గొని ఎంపీ ఈటల రాజేందర్‌కు మద్దతు ప్రకటించారు.

?ఈ సందర్భంగా డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి తీవ్ర హానికరంగా మారుతున్న జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు ప్రభుత్వం తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్య భద్రత, ప్రాణాల కంటే ఏదీ ముఖ్యం కాదని పేర్కొన్నారు. బాధితుల తరఫున ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన ఈ పోరాటానికి పరకాల నియోజకవర్గ బీజేపీ శ్రేణుల సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

?ఈ కార్యక్రమంలో బీజేపీ గీసుకొండ మండల అధ్యక్షుడు కొంగర రవికుమార్, సంగెం మండల అధ్యక్షుడు దామరపుల చంద్రమౌళి, నడికూడ మండల అధ్యక్షుడు ఎరుకల దివాకర్ తదితర నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ముస్త్యాలపల్లిలో శివాలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

?(దామెర – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 30, 2026)

?దామెర మండలం ముస్త్యాలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శివాలయ నిర్మాణానికి నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చకులు, వేద పండితులు ఆయనకు వేద మంత్రోచ్ఛారణలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శాస్త్రోక్తంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు.



?ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ ప్రజల భక్తిశ్రద్ధలు, ఐక్యతతో చేపడుతున్న ఈ శివాలయ నిర్మాణం త్వరితగతిన పూర్తయి భక్తులకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. పరకాల నియోజకవర్గ ప్రజలందరిపై ఆ పరమశివుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, నియోజకవర్గం సస్యశ్యామలంగా వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక భావన ప్రజల్లో మానసిక ప్రశాంతతను నింపుతుందని, గ్రామాల అభివృద్ధికి సమైక్యత దోహదపడుతుందని పేర్కొన్నారు.

?ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వరంగల్ పశ్చిమ అభివృద్ధికి నిరంతర కృషి: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

?(వరంగల్ – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 30, 2026)

?ప్రజాపాలనలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వరంగల్ పశ్చిమ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. 11వ డివిజన్ పరిధిలోని పోతననగర్‌లో సుమారు రూ.1.50 కోట్ల



వ్యయంతో చేపట్టనున్న అంతర్గత రహదారులు, సైడ్ డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ



పోతననగర్ ప్రాంతంలో గత నాలుగు దశాబ్దాలుగా రహదారుల సమస్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు. గతంలో డాంబర్ రోడ్లు నిర్మించినప్పటికీ ప్రతి వర్షాకాలంలో రోడ్లు దెబ్బతినడం పరిపాటిగా మారిందని, ముఖ్యంగా భారీ వాహనాలు నిరంతరం రాకపోకలు సాగించే ఈ రహదారిపై సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో నాణ్యమైన సిమెంట్ రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు వివరించారు. దీనికితోడు మురుగునీరు రోడ్లపైకి రాకుండా సైడ్ డ్రైనేజీలకు గ్రిల్స్ ఏర్పాటు చేస్తూ పక్కాగా నిర్మిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలోని 26 డివిజన్లకు సమాన ప్రాధాన్యత ఇస్తూ ఒక్కో డివిజన్‌కు సుమారు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకు అభివృద్ధి నిధులు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే వరంగల్ నగరంలో మురుగునీటి సమస్య పరిష్కారానికి త్వరలోనే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (ఖ+ణ) పనులు ప్రారంభిస్తామని, పనుల నిర్వహణ సమయంలో ప్రజలు సహకరించాలని కోరారు. ?అభివృద్ధి కార్యక్రమాలపై నిరంతరం రాజకీయ విమర్శలు చేయడం సరికాదని, ఎన్నికల సమయానికే రాజకీయాలు పరిమితం కావాలని ఎమ్మెల్యే సూచించారు. గతంలో కుడా భూముల వ్యవహారంలో జరిగిన ఆరోపణల వాస్తవాలు వెలుగులోకి రావాలని, ఆ భూములను ప్రజా ప్రయోజనాల కోసం ఐటీ టవర్స్ ఏర్పాటుకు వినియోగించే అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. వరంగల్ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులమంతా సమన్వయంతో పనిచేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, చేయూత, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలను ప్రజలకు పటిష్టంగా అందిస్తున్నామని పేర్కొన్నారు.

?ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్సీ పుల్ల పద్మ, డివిజన్ ఇంచార్జ్ బోడ డిన్న, మాజీ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, డివిజన్ అధ్యక్షుడు సమద్, మాజీ అధ్యక్షులు సంగీత్, గోల్కొండ సాంబయ్య, బొమ్మ సురేష్, పూర్ణ, క్రాంతి, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ డిక్లరేషన్ హామీలను తక్షణమే అమలు చేయాలి: బీజేవైఎం డిమాండ్

?(పరకాల – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 30, 2026)

?ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ యువతకు ఇచ్చిన యూత్ డిక్లరేషన్ హామీలను తక్షణమే అమలు చేయాలని భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) నాయకులు డిమాండ్ చేశారు. బీజేవైఎం హనుమకొండ జిల్లా



శాఖ ఆధ్వర్యంలో, పరకాల పట్టణ అధ్యక్షుడు దాసరి ప్రణీత్, మండల అధ్యక్షుడు రేవూరి శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల మండల రెవెన్యూ అధికారికి (తహసీల్దార్) వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి బీజేవైఎం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పున్నం వేణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

?ఈ సందర్భంగా పున్నం వేణు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలు గడుస్తున్నప్పటికీ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ప్రకటించిన రూ.10 లక్షల వడ్డీలేని రుణాలు, విద్యార్థినులకు ఇస్తామన్న ఎలక్ట్రిక్ స్కూటీలు, ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు నెలకు రూ.4,000 భృతి వంటి కీలక హామీలపై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని నిలదీశారు. తక్షణమే స్పందించి యువతకు న్యాయం చేయకపోతే బీజేవైఎం ఆధ్వర్యంలో యువతను ఏకం చేసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

?ఈ కార్యక్రమంలో బీజేవైఎం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల కార్తిక్, జిల్లా అధికార ప్రతినిధి కాకు రాజు, సోషల్ మీడియా కో-కన్వీనర్ ఈ. సిద్ధు, నాయకులు ఎన్. రాహుల్, ఎన్. వంశీ, ఎన్. మనోహర్, ఎస్. అరవింద్, వి. విష్ణవ్, అజయ్, సాయి ప్రీతమ్, ఎం. సిద్ధు, ఎన్. రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు ఉపాధి, ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

?(పరకాల – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 30, 2026)

?కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహిస్తూ చేనేత కార్మికులకు మెరుగైన ఉపాధి, ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రత్యేక కృషి చేస్తోందని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. పరకాల మండలం నాగారం గ్రామంలోని



చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి మరియు విక్రయ సంఘం లిమిటెడ్ కార్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన కార్పెట్ ఉత్పత్తులను ఆయన ప్రారంభించారు. అనంతరం శ్రీ మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. చేనేత రంగం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని, చేనేత కార్మికుల శ్రమ, నైపుణ్యంతో తయారయ్యే ఉత్పత్తులకు ప్రత్యేక గుర్తింపు ఉందని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సహకార సంఘాలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో సహకార సంఘాలకు నూతన ఎన్నికలు నిర్వహించిందని తెలిపారు. సహకార వ్యవస్థలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతూ సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. చేనేత కార్మికులు ఆధునిక డిజైన్లు, నూతన ఉత్పత్తుల తయారీలో ముందుకు సాగుతూ నూతన మార్కెట్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ?ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్మికులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆత్మకూరు పీఏసీఎస్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం: పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

(ఆత్మకూరు – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 30, 2026)

ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) చైర్‌పర్సన్ నాగేల్లి స్వప్న ఆంధ్రయ్యతో పాటు పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు



స్వీకరించిన చైర్‌పర్సన్, కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పొన్నాడలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. వ్యవసాయ రంగాభివృద్ధిలోనూ, రైతులకు సమయానుకూలంగా ఆర్థిక, ప్రాథమిక సేవలు అందించడంలోనూ పీఏసీఎస్ వంటి



సహకార సంఘాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సొసైటీ సేవలను మరింత బలోపేతం చేస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ అధికారులు, పీఏసీఎస్ డైరెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

గవర్నర్ కోటాలో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలి: ఉద్యమకారుల ఫోరం నాయకుడు రొడ్డ రాంబాబు

?(గోరికొత్తపల్లి – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 30, 2026)

?రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం భూపాలపల్లి జిల్లా నాయకుడు, కేయూ విద్యార్థి జేఏసీ నాయకుడు రొడ్డ రాంబాబు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిలకు ఆయన విజ్ఞప్తి చేశారు. రేగొండ మండలంలోని కోనరావుపేటలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

?డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఎన్ఎస్‌యుఐ నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ప్రజా సమస్యలపై పోరాడుతూ దళిత, బహుజన సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. పార్టీ పిలుపు మేరకు వివిధ రాష్ట్రాల్లో ఎన్నికల ఇన్‌చార్జ్‌గా చురుగ్గా పాల్గొన్నారని పేర్కొన్నారు. డాక్టర్ రామకృష్ణకు మద్దతుగా ఇప్పటికే 30 మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు సిఫారసు లేఖలు అందించారని, హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో 60కి పైగా ప్రజాసంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ఏకగ్రీవ మద్దతు తెలిపాయని గుర్తుచేశారు.

?రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదలు, బలహీన వర్గాలకు ఉచిత వైద్య, సామాజిక సేవలు అందిస్తూ "పేదోళ్ల డాక్టర్"గా ఆయన గుర్తింపు పొందారని కొనియాడారు. రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తే పేదలు, దళిత బహుజన వర్గాల సమస్యలను శాసన మండలిలో బలంగా వినిపించే అవకాశం లభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డిలతో పాటు కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ స్పందించి, పెరుమాండ్ల రామకృష్ణ ప్రజాసేవ, వైద్య సేవలు, సామాజిక సేవలు మరియు పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతను పరిగణనలోకి తీసుకుని ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

?ఈ కార్యక్రమంలో ప్రసాద్, రాజేశ్వరరావు, వంశీధర్, రఘుపతి, మొగిలి, రంజిత్, ప్రభాకర్, శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం.. 100 శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తనాల పంపిణీ

సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రైతులు అప్రమత్తంగా ఉండాలి -- వరికి బదులుగా ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

రైతులు నష్టపోకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి

త్వరలో ఏడుల నుంచి డిండి ప్రాజెక్టులోకి నీరు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చర్యలు -- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





పోలేపల్లి (చందంపేట మండలం), అక్టోబర్ 30:

రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం చందంపేట మండలం పోలేపల్లి గ్రామంలోని రైతు వేదికలో రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, పంటల సాగు, సాగునీటి లభ్యత తదితర అంశాలపై వివరించారు.

100 శాతం సబ్సిడీతో ఉచితంగా వేరుశనగ విత్తనాలు

రైతులకు పెట్టుబడి భారం తగ్గించి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం 700 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను 100 శాతం సబ్సిడీతో ఉచితంగా అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సంబంధిత సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయంలో ముందుకు సాగాలని సూచించారు.

సూపర్ ఎల్‌నినో ప్రభావం.. రైతులు అప్రమత్తంగా ఉండాలి

ఈసారి సూపర్ ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ సమయంలో వరి పంట సాగుకు దూరంగా ఉండాలని, వరికి బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలైన వేరుశనగ తదితర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కోరారు. పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ శాఖ అధికారులు సూచించే పంటలను ఎంచుకోవాలని, ముందస్తు జాగ్రత్తలు తీసుకొని పంట నష్టాలను నివారించుకోవాలని తెలిపారు.

90 బోర్లు ఎండిపోయాయి.. నీటిని పొదుపుగా వాడుకోవాలి

సూపర్ ఎల్‌నినో ప్రభావంతో నియోజకవర్గంలో తాగునీటిని అందించే బోర్లు సైతం ఎండిపోతున్నాయని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో సుమారు 90 బోర్లు ఎండిపోయాయని, వాటిలో అత్యధికంగా ఉమ్మడి చందంపేట మండల పరిధిలోనే ఉన్నాయని తెలిపారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో రైతులు నీటి లభ్యతను అంచనా వేసుకొని పంటల సాగు చేపట్టాలని, వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా ఆరుతడి పంటలను సాగు చేసి ఆర్థికంగా నష్టపోకుండా జాగ్రత్త పడాలని సూచించారు.

డిండి ప్రాజెక్టుకు ఏడుల నుంచి నీరు తీసుకొచ్చేందుకు కృషి

దేవరకొండ ప్రాంత రైతాంగానికి సాగునీటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలో ఏడుల నుంచి డిండి ప్రాజెక్టులోకి నీటిని తీసుకొచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, తద్వారా ఈ ప్రాంత వ్యవసాయానికి మరింత ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల సాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు.

రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

గతంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతు భరోసా, ఉచిత విద్యుత్, సబ్సిడీపై విత్తనాల పంపిణీ, పంటల కొనుగోలు వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు అండగా నిలుస్తోందన్నారు. ప్రకృతి పరిస్థితులను అర్థం చేసుకొని వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు పాటిస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, రైతులతో పాటు దొండేటి మల్లారెడ్డి, ఏడుపుల గోవింద్ యాదవ్, మేకల రాజేందర్ రెడ్డి, కిన్నెర హరికృష్ణ, వాంకునావత్ పాపా నాయక్, కేతావత్ భరత్, జక్కుల మున్నయ్య యాదవ్, కొప్పుల సురేందర్ రెడ్డి, మండల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

యాదగిరిగుట్ట మండలం గౌరాయిపల్లి, కాచారం గ్రామాల్లో ×ఖూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



చిన్న వయసులోనూ పక్షవాతం ముప్పు.. అప్రమత్తతే ముఖ్యం!

20 ఏళ్ల యువతికి తీవ్రస్థాయిలో మెదడు పక్షవాతం..

యశోదా వైద్యుల సమన్వయ చికిత్సతో తప్పిన ప్రాణాపాయం

నల్లగొండ,అక్టోబరు 30(అన్వేషనేత్రం ప్రతినిధి):

చిన్న వయసులోనే పక్షవాతం రావడానికి గల కారణాలను గుర్తించి, సకాలంలో సమగ్ర వైద్యం అందించడం కీలకమని నాడీ వైద్య నిపుణుడు డా. సూరిశెట్టి భరత్ కుమార్ తెలిపారు. హైదరాబాద్ మలక్‌పేట యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో 20 ఏళ్ల యువతికి తీవ్రస్థాయి మెదడు పక్షవాతం రావడంతో పాటు అధిక రక్తపోటు, రక్తంలోని లవణాల అసమతుల్యత వంటి సమస్యలు ఎదురయ్యాయని చెప్పారు. వివిధ విభాగాల వైద్య నిపుణుల సమన్వయంతో చికిత్స అందించి ఆమె ఆరోగ్యాన్ని మెరుగుపరిచినట్లు వివరించారు. అకస్మాత్తుగా మాట కోల్పోవడంతో పాటు కుడిచేయి, కుడికాలు కదలకపోవడంతో యువతిని ఆసుపత్రికి తీసుకొచ్చారు. మెదడు స్కానింగ్‌లో ఎడమవైపు ముందు భాగపు ధమనిలో రక్తప్రసరణ నిలిచిపోవడంతో పక్షవాతం వచ్చినట్లు గుర్తించారు. మెదడులోని ఎడమ ఫ్రంటోపారియటల్ ప్రాంతంలో వాపు ఏర్పడి, మధ్యరేఖ కుడివైపునకు 5 మిల్లీమీటర్ల మేర పక్కకు జరిగినట్లు నిర్ధారించారు. కుడిచేయి, కుడికాలులో కండరాల



బలం పూర్తిగా కోల్పోవడంతో పాటు మాట పలికే సామర్థ్యం కూడా దెబ్బతిన్నది. దీంతో నాడీ సంబంధిత అత్యవసర చికిత్స విభాగంలో ఉంచి నిరంతర పర్యవేక్షణలో వైద్యం అందించారు. రక్తంలో పొటాషియం స్థాయి లీటరుకు 1.8 మిల్లీమోల్స్‌కు పడిపోవడం, అధిక రక్తపోటు నియంత్రణలోకి రాకపోవడం, సోడియం స్థాయుల్లో హెచ్చుతగ్గులు చోటుచేసుకోవడంతో పరిస్థితి సంక్లిష్టంగా మారింది. నాడీ వైద్యం, అత్యవసర చికిత్స, మూత్రపిండాలు, హార్మోన్ల వ్యాధుల విభాగాల నిపుణులు సమన్వయంతో చికిత్స అందించారు. నాడీ శస్త్రచికిత్స నిపుణుల పరిశీలన అనంతరం శస్త్రచికిత్స అవసరం లేదని నిర్ణయించి మందులతోనే చికిత్స కొనసాగించారు.హార్మోన్ల సమస్యలపై అనుమానంతో ప్రత్యేక పరీక్షలు నిర్వహించినప్పటికీ, పుట్టుకతో వచ్చే అడ్రినల్ గ్రంథుల పెరుగుదల లోపం, 17-ఆల్ఫా హైడ్రాక్సిలేస్ లోపం ఉన్నట్లు నిర్ధారణ కాలేదని వైద్యులు తెలిపారు. ఇలాంటి క్లిష్టమైన కేసుల్లో అనుమానిత హార్మోన్ల సమస్యలపై మరిన్ని పరీక్షలు అవసరమని హార్మోన్ల వ్యాధుల నిపుణుడు డా. జయాదిత్య ఘోష్ పేర్కొన్నారు. మెదడు స్కానింగ్ ఫలితాలను పరిశీలించిన అనంతరం శస్త్రచికిత్స లేకుండా మందులతో చికిత్స అందించాలని నిర్ణయించినట్లు నాడీ శస్త్రచికిత్స విభాగం సీనియర్ నిపుణుడు డా. బి. గేయానంద్ సుధీర్ తెలిపారు.

చికిత్సతో యువతి ఆరోగ్యం మెరుగుపడటంతో పరిస్థితి స్థిరపడిన అనంతరం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశారు. తదుపరి నాడీ సంబంధిత వైద్య పరీక్షలు, పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. వివిధ విభాగాల నిపుణుల సమన్వయంతో క్లిష్టమైన వ్యాధులకు సమగ్ర వైద్యం అందిస్తున్నట్లు ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. శరీరంలో ఒకవైపు అకస్మాత్తుగా బలహీనత, మాట రాకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వయసుతో సంబంధం లేకుండా వెంటనే అత్యవసర వైద్యసేవలు పొందాలని వైద్యులు సూచించారు.

నల్లగొండ అభివృద్ధికి ఆరు లైన్ల రహదారి!

రూ.20 కోట్లతో సాగర్ రోడ్డులో విస్తరణ పనులకు శంకుస్థాపన

ఏడాదిలో నగర రూపురేఖలు మారుస్తాం: మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

నల్లగొండ,అక్టోబర్ 30 (అన్వేషనేత్రం ప్రతినిధి) :

నగర అభివృద్ధిలో పార్టీలకతీతంగా అన్ని డివిజన్లకు సమాన ప్రాధాన్యమిస్తూ పనులు చేపడుతున్నామని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్లగొండలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం సాగర్ రోడ్డులోని వైఎస్సార్ విగ్రహం నుంచి చర్లగౌరారం రోడ్డు వరకు మూడున్నర కిలోమీటర్ల మేర ఆరు లైన్ల రహదారి విస్తరణ పనులకు స్థానిక కార్పొరేటర్, పార్టీ నాయకులతో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు.







ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ఈ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని గుర్తించి ఇటీవల పరిశీలించామన్నారు. ప్రమాదాల నివారణకు మధ్యలో డివైడర్, ఆధునిక విద్యుద్దీపాల ఏర్పాటు లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ విషయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి రహదారి విస్తరణకు రహదారులు, భవనాల శాఖ నుంచి రూ.20 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ఇప్పటికే నగరంలో పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, పానగల్ ఛాయా సోమేశ్వరాలయ అభివృద్ధికి రూ.20 కోట్లు కేటాయించారని చెప్పారు. పానగల్ నుంచి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వరకు రహదారి విస్తరణ చేపట్టనున్నట్లు వెల్లడించారు. పర్యాటక, ఆధ్యాత్మిక అభివృద్ధికి బ్రహ్మంగారి గుట్ట, లతీఫ్ సాబ్ గుట్టలకు ఘాట్ రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. మంత్రి సహకారంతో నల్లగొండను స్మార్ట్ నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ఏడాదిలో నగర రూపురేఖలు మారుస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన మంత్రికి పాలకవర్గం, ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతిపక్షాలది అసత్య ప్రచారం

మాజీ జెడ్పీటీసీ గుమ్ముల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి కోమటిరెడ్డి సహకారంతో నల్లగొండలో సుమారు రూ.2 వేల కోట్లతో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. సాగర్ రోడ్డులో మూడున్నర కిలోమీటర్ల మేర ఆరు లైన్ల రహదారి నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఏడాదిలో నగరంలో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. నగరంలో పెద్దఎత్తున పనులు జరుగుతున్నా ప్రతిపక్షాలు సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకుని అసత్య ప్రచారాలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రజావిశ్వాసం కోల్పోయిన పార్టీల ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.

పలువురి పాల్గొనడం

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, ఉప మేయర్ మహమ్మద్ అఫ్రోజ్ అలీ అమేర్, మాజీ మున్సిపల్ ఉప ఛైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, స్థానిక కార్పొరేటర్ పాలకూరి సుమలత సంతోష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జూకూరి రమేష్, కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు గుండబోయిన వెంకన్న యాదవ్, మామిడి కార్తీక్, రేగట్ట లింగస్వామిగౌడ్, ఇటికాల శ్రీనివాస్, ఏదుళ్ల శ్రీధర్‌రెడ్డి, వజ్జ రమేష్ యాదవ్, ప్రదీప్ నాయక్, చిన్నాల జానయ్య, దీప్లా నాయక్, పిల్లి కృష్ణంరాజు, సట్టు శంకర్, జూలకంటి శ్రీనివాస్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

జానారెడ్డిపై విమర్శలు మానుకోవాలి.. 24 గంటల్లో క్షమాపణ చెప్పాలి

తీన్మార్ మల్లన్నకు నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ బహిరంగ లేఖ

నల్లగొండ, అక్టోబర్ 30 అన్వేషనేత్రం ప్రతినిధి



సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ సీఎల్పీ నాయకుడు కుందూరు జానారెడ్డిపై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పున్న కైలాష్ తెలిపారు. జానారెడ్డికి రాజకీయాల్లో ఐదు దశాబ్దాల అనుభవం ఉందని, హింస, హత్యా రాజకీయాలకు దూరంగా ఉంటూ జిల్లాలో ఆదర్శ రాజకీయాలకు పునాది వేశారని పేర్కొన్నారు. శత్రువులు సైతం సహాయం కోరితే ఆదుకునే మానవతావాది అని కొనియాడారు.

నక్సలైట్లకు పునరావాసం కల్పించి, వారిపై కేసుల ఎత్తివేతకు కృషి చేసిన నాయకుడిగా జానారెడ్డికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. జిల్లాలో తాగు, సాగునీటి అవసరాల కోసం పాలకులను ఒప్పించి పలు అభివృద్ధి పథకాలు తీసుకొచ్చారని వివరించారు. బలహీనవర్గాల రిజర్వేషన్ల అమలుకు జానారెడ్డి అడ్డుపడ్డారంటూ తీన్మార్ మల్లన్న చేస్తున్న ప్రచారం అవాస్తవమని ఖండించారు.

దళిత, బహుజన వర్గాల అభ్యున్నతికి జానారెడ్డి ఎంతో కృషి చేశారని, తనలాంటి పేద బీసీ నాయకుడికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కల్పించారని పున్న కైలాష్ తెలిపారు. బాలు నాయక్, శంకర్ నాయక్, కొండేటి మల్లయ్య వంటి నాయకులకు రాజకీయంగా ప్రోత్సాహం అందించారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో తీన్మార్ మల్లన్నకు ఆర్థికంగా సహకరించిన విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండే జానారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు.

రాజకీయ ప్రచారం కోసం అసత్య ఆరోపణలు చేయకుండా బీసీల రాజకీయ ఐక్యతకు కృషి చేయాలని హితవు పలికారు. జానారెడ్డిపై విమర్శలు కొనసాగిస్తే కాంగ్రెస్ కార్యకర్తలు, ఆయన అభిమానుల నుంచి తీవ్ర నిరసన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తీన్మార్ మల్లన్న చేపట్టిన పాదయాత్ర బీసీల రాజ్యాధికారం కోసమా? లేక వారి రాజకీయ ప్రాతినిధ్యాన్ని దెబ్బతీయడానికా? అని ప్రశ్నించారు. జానారెడ్డికి, జిల్లా ప్రజలకు 24 గంటల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో పాదయాత్రలో నిరసనలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు జిల్లాపల్లి పరమేష్, శాలిగౌరారం మండల అధ్యక్షుడు చింత ధనుంజయ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ముంతాజ్ అలీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పగిళ్ల రాజు, చర్లపల్లి గౌతమ్, వేముల గోపీనాథ్, మట్టపల్లి నాగరాజ్, జమ్మూ అశోక్, ఆకటి సైదులు, ఎండీ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణా నది జలాలు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల వాటా వివరాలు.

అక్టోబర్ 30

సచివాలయంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో నదీ జలాల వినియోగంపై కొన్ని ప్రతిపక్ష పార్టీలు చేసిన తప్పుడు వ్యాఖ్యలకు వాస్తవాలను ప్రజలకు వివరిస్తూ
అక్టోబర్ 2026 నాటికి, ఈ సీజన్‌లో సాగునీటి అవసరాలకు, విద్యుత్ ఉత్పత్తికి కృష్ణా నది జలాల వినియోగం వివరాలు
శ్రీశైలం రిజర్వాయర
తెలంగాణ: 127.57 టీఎంసీలు.
ఆంధ్రప్రదేశ్: 72.237 టీఎంసీలు
నాగార్జునసాగర్ రిజర్వాయర్
.తెలంగాణ: 41.908 టీఎంసీలు.
ఆంధ్రప్రదేశ్: 17.207 టీఎంసీలు.
ఈ గణాంకాలను పరిశీలిస్తే, శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్ల నుంచి తెలంగాణ కంటే ఆంధ్రప్రదేశ్ ఎక్కువ కృష్ణా జలాలను వినియోగిస్తోందని బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ఆరోపణ పూర్తిగా అవాస్తవమని స్పష్టమవుతోంది



మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులుమేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులు, పునరుద్ధరణ పనులు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నియమించిన టెక్నికల్ ఓవర్‌సైట్ కమిటీ మార్గదర్శకాల ప్రకారం చేపడుతున్నాం
ఈ కమిటీలో జాతీయ డ్యామ్ భద్రతా సంస్థ నుసా కేంద్ర జల సంఘం జఔజఇతర ప్రభుత్వ సంస్థలకు చెందిన ప్రముఖ నిపుణులు ఉన్నారుఈ కమిటీ ఇచ్చిన సూచనలను అనుసరిస్తూ పరీక్షలు, పరిశోధనలు, మరమ్మతులు, పునరుద్ధరణ పనులను ముందుకు తీసుకెళ్తున్నాం
ఈ బ్యారేజీల మరమ్మతులు, పునరుద్ధరణ పనులు పూర్తయ్యే వరకు వాటి గేట్లను కిందికి దించేందుకు ఎన్‌డీఎస్‌ఏ అనుమతించడం లేదు
గేట్లను కిందికి దించకుండా నీటిని ఎత్తిపోసి నిల్వ చేయడం సాధ్యం కాదు
మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడానికి లోపభూయిష్టమైన రూపకల్పన, నిర్మాణమే కారణమని ప్రజలు గుర్తించాలిఅన్నారం, సుందిళ్ల బ్యారేజీలను కూడా వినియోగించలేమని ఎన్‌డీఎస్‌ఏ స్పష్టంగా పేర్కొంది
మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడం వల్ల ప్రాణహిత నదీ జలాలను అక్కడ నిల్వ చేయలేకపోతున్నాం. ఆ నీరు దిగువకు ప్రవహించి వెళ్లిపోతోంది.
.తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం మరింత తీవ్రంగా కనిపించడానికి ఇదొక కారణం.
తెలంగాణపై ఎల్‌నినో ప్రతికూల ప్రభావం తీవ్రతరం కావడానికి దోహదపడిన పరిస్థితులకు కారణమైన బీఆర్ఎస్ పార్టీనే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉంది.ప్రజలు రాజకీయ ఆరోపణలను కాకుండా, వాస్తవాలు, గణాంకాలు, నిపుణుల నివేదికలను పరిశీలించి నిజానిజాలను తెలుసుకోవాలి
మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

నకిరేకల్ నియోజకవర్గ



ఈరోజు నకిరేకల్ నియోజకవర్గం కేంద్రంలో వెంకటేశ్వర కాలనీలో అబ్బగోని రమేష్ గౌడ్
ఇంట్లో నిర్వహించిన ఎల్లమ్మ తల్లి పండుగ అట్టి పూజా కార్యక్రమంలో పాల్గొని ఎల్లమ్మ తల్లి దర్శించుకున్న దైద రవీందర్ గారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో వెంకన్న శంకర్ బాలు శ్రీనివాస్ రోహిత్ ప్రదీప్ తదితరులు







నకిరేకల్

నకిరేకల్ మండలం నోముల జడ్పీ ఎచ్ ఎస్ పాఠశాలలో సైన్స్ బయోసైన్స్ ఉపాధ్యాయురాలు శ్రీమతి ముస్కు కవిత – శేఖర్ రెడ్డి గారి పదవీ విరమణ అభినందన సభ ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు హాజరై, ఉపాధ్యాయురాలు ముస్కు కవిత గారు విద్యారంగానికి అందించిన సేవలను కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు







నకిరేకల్

నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన కీ.శే. సామ మల్లమ్మ గారు ఇటీవల మృతి చెందగా, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని నివాళులర్పించారు.

ఉచిత స్కూల్ బ్యాగుల పంపిణీ







నకిరేకల్

నకిరేకల్ పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.సర్వ శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) ఆధ్వర్యంలో “అందరూ చదవాలి -- అందరూ ఎదగాలి” కార్యక్రమంలో భాగంగా యూనివర్సల్ ఫౌండేషన్, కోగ్టా ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థల సహకారంతో విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు విద్యార్థులకు స్వయంగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యాభివృద్ధికి దాతలు, స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహకారం అభినందనీయమని, భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని చేపట్టాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కోగ్టా ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



నకిరేకల్ నియోజకవర్గం

కేతేపల్లి మండల కేంద్రం, సమత హోటల్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా హోటల్ యాజమాన్యానికి మొదటి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. హోటల్‌కు వచ్చే వినియోగదారులకు నాణ్యమైన, రుచికరమైన ఆహార పదార్థాలను అందించడంతో పాటు పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, హోటల్ యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.



ఢిల్లీకి బయలుదేరిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బృందం



తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ రాజ సెల్, చీఖ× మరియు యువజన కాంగ్రెస్ ముఖ్య నాయకులు, నాయకురాళ్లు ఈరోజు న్యూఢిల్లీకి బయలుదేరాముఅఖిల భారత కాంగ్రెస్ అగ్రనేతలు లిశ్రీ రాహుల్ గాంధీ గారు మరియు శ్రీ మల్లికార్జున ఖర్గే గారు తలపెట్టిన “ఓటు చోరీకి వ్యతిరేకంగా భారీ బహిరంగ సభ” కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈ బృందం ఢిల్లీ వెళ్తోంది.నవంబర్ 1న న్యూఢిల్లీలోని చారిత్రాత్మక రామ్ లీలా మైదానంలో జరగనున్న ఈ భారీ ర్యాలీలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, ఓటు హక్కు పరిరక్షణ మరియు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునే లక్ష్యంతో లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొననున్నారు.ఈ సందర్భంగా మాసనగారి నాగరాజు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ యాసి సేల్ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ... రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాపాడటానికి రాహుల్ గాంధీ గారి పిలుపు మేరకు మెదక్ జిల్లా నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నామని, ఓటు హక్కును కాపాడుకుందాం.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం అనే నినాదంతో ఈ పోరాటంలో భాగమవుతామని తెలిపారు. జై కాంగ్రెస్ జై భీమ్ జై సంవిధాన్

నవంబర్ 1న ఛలో ఢిల్లీ





కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా భారీ ర్యాలీ
ఓటు హక్కును కాపాడుకుందాము
ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం
ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, ప్రజల ఓటు హక్కును పరిరక్షించేందుకు మనమంతా ఐక్యంగా ఉద్యమిద్దాం. ప్రజల గొంతుకను వినిపిస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఢిల్లీ గడ్డపై మన గళాన్ని వినిపిద్దాం
వేదిక రామ్ లీలా మైదానం, న్యూఢిల్లీ
తేదీ: నవంబర్ 1
మీ
జెల్లపల్లి నరేందర్ టీపీసీసీ ఎస్సి డిపార్ట్మెంట్
సీనియర్ ఉపాధ్యక్షులు రాజేంద్రనగర్ నియోజకవర్గం


మా నాన్నగారి చివరి ప్రసంగం

మార్చి 2025లో మా నాన్నగారు చేసిన చివరి ప్రసంగం. ఆయన మాటలు, జ్ఞాపకాలు ఎప్పటికీ మాతోనే ఉంటాయి
శ్రీరాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి
ఉమ్మడి నల్లగొండ, వరంగల్ ఖమ్మం జిల్లాల పట్టుబద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి
మీ
సిలివేరు అనిల్
యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు



RNI.No. TELTEL/2010/32434
అక్షయపత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట





ఐపీఎల్‌లో ట్రెండింగ్‌లో నోట్ సంబరాలు

మొన్న రఘు శర్మ, నిన్న ఉర్విల్ పటేల్. ఈ ఐపీఎల్?లో నోట్ సంబరాలు చేసుకొని ట్రెండింగ్?లో నిలిచిన క్రికెటర్లు వీళ్లు. తాజాగా లఖ్?నవూ సూపర్ జెయింట్స్ బౌలర్ ఆకాశ్ మహారాజ్ సింగ్ కూడా అదే ట్రెండ్ ఫాలో అవుతూ మైదానంలో అలాంటి సెలబ్రేషన్సే చేసుకొని వైరల్? అయ్యాడు. అయితే ఐపీఎల్?లో ఇలా చిటీ రాసుకొచ్చి కెమెరాకు చూపిస్తూ సెలబ్రేషన్స్ చేసుకోవడంపై సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ డెల్ స్టెయిన్ స్పందించాడు. ఐపీఎల్?లో ఈ రకమైన సెలబ్రేషన్స్?కు కాలం చెల్లిందని అభిప్రాయపడ్డాడు.తాజాగా ఎకానా స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్?తో జరిగిన మ్యాచ్?లో లఖ్?నవూ సూపర్ జెయింట్స్ యువ ఆటగాడు ఆకాశ్ మహారాజ్ సింగ్ అదరగొట్టాడు. మూడు వికెట్లు తీసి చెన్నై టాపార్డర్?ను కుప్పకూల్చాడు. అతడు వరుసగా గైక్వాడ్, శాంసన్, ఉర్విల్ పటేల్?ను పెవిలియన్?కు చేర్చాడు.





కోహ్లీ, ధోనీ సరసన సునీల్ నరైన్..

ధనాధన్ లీగ్‌లో భాగంగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ నరైన్ కెరీర్‌లో ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోనుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున అతడికి ఇది 200వ ఐపీఎల్ మ్యాచ్. లీగ్ చరిత్రలో ఒకే జట్టు తరపున ఈ మైలురాయిని అందుకున్న నలుగురు అగ్రశ్రేణి ఆటగాళ్ల జాబితాలోకి నరైన్ చేరిపోయాడు. నిలకడకు, జట్టుపై ఉన్న విధేయతకు ప్రతీకగా నిలిచిన ఆటగాళ్లు మాత్రమే ఈ ఘనత సాధించారు.2008 తొలి సీజన్ నుంచి బెంగళూరు జట్టుతోనే ఉన్న విరాట్ కోహ్లీ ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఆ తర్వాత ధోనీ, రోహిత్ శర్మ వంటి భారతీయ క్రికెట్ దిగ్గజాలు ఉన్నారు. ఇప్పుడు వీరి సరసన ఓ విదేశీ ఆటగాడిగా నరైన్ నిలవడం అతడి అంకితభావానికి నిదర్శనం. సునీల్ నరైన్ కేవలం మ్యాచ్‌లు ఆడటమే కాదు, కోల్‌కతా జట్టుకు ఎన్నో అద్భుత విజయాలను అందించాడు. ఐపీఎల్ కెరీర్ మొత్తంలో అతడు ఇప్పటివరకు 203 వికెట్లు పడగొట్టాడు. ఇందులో కేవలం 19 పరుగులిచ్చి 5 వికెట్లు తీయడం అతడి అత్యుత్తమ ప్రదర్శన. బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తూ కేవలం 6.78 ఎకానమీతో బౌలింగ్ చేయడం నరైన్‌కే చెల్లింది. లోయర్ ఆర్డర్‌లో వచ్చి మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడే పించ్ హిట్టర్‌గానూ జట్టుకు ఎన్నో సేవలు అందించాడు. ప్రస్తుత సీజన్‌లోనూ నరైన్ తనదైన శైలిలో రాణిస్తున్నాడు. ఆడిన పది మ్యాచ్‌ల్లో 11 వికెట్లు తీసినప్పటికీ, అతడి ఎకానమీ రేటు 6.64గా ఉండటం గమనార్హం. పరుగులు వరదలా పారుతున్న ఈ లీగ్‌లో ఇంత తక్కువ ఎకానమీతో బౌలింగ్ చేయడం విశేషం. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్లతో జరిగిన మ్యాచ్‌లలో రెండేసి వికెట్లు తీసి ప్రత్యర్థి బ్యాటర్ల జోరుకు అడ్డుకట్ట వేశాడు. వ్యక్తిగతంగా సునీల్ నరైన్ అద్భుత మైలురాయిని అందుకున్నప్పటికీ, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు పరిస్థితి మాత్రం ప్రస్తుతం అంత ఆశాజనకంగా లేదు. ప్లేఆఫ్స్ రేసులో ఆ జట్టు ఉనికి ఇప్పుడు చెదిరిపోయే స్థితికి చేరింది. బెంగళూరుతో జరిగిన కీలక మ్యాచ్‌లో ఓడిపోవడంతో కేకేఆర్ అవకాశాలు క్లిష్టంగా మారాయి. సమీకరణాల ప్రకారం కోల్‌కతా జట్టు టోర్నీలో నిలవాలంటే ఇకపై ఆడబోయే మిగిలిన మూడు మ్యాచ్‌ల్లోనూ భారీ తేడాతో విజయం సాధించాలి. అంతటితో ఆగకుండా, మిగిలిన జట్ల గెలుపోటములు, నెట్ రన్ రేట్ వంటి ఎన్నో లెక్కలు కోల్‌కతాకు అనుకూలంగా రావాల్సి ఉంటుంది. మిగతా జట్లు మెరుగైన ఫామ్, రన్ రేట్‌తో దూసుకుపోతుండటంతో, ఈ సీజన్‌లో కోల్‌కతా ప్లేఆఫ్స్‌కు చేరడం దాదాపు అసాధ్యమనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

RNI.No. TELTEL/2010/32434
అక్షయపత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సినిమా CINEMA





విడాకులు వచ్చే వరకు నటించను

తనపై ట్రోల్స్ రావడంపై కన్నీటి పర్యంత అయిన జయం రవి

తాను ఎన్నో రోజులుగా సహనంతో ఉంటున్నానని.. వ్యక్తిగత విషయాల ఎక్కడా మాట్లాడలేదని నటుడు జయం రవి అన్నారు. ఇప్పుడు మాట్లాడాల్సిన సమయం వచ్చిందన్నారు. తాజా పరిణామాలపై ఆయన మీడియా ముందు మాట్లాడుతూ...తన పిల్లలకు కూడా తనని దూరం చేశారని కన్నీరు పెట్టుకున్నారు. ఇంతకాలం నా వ్యక్తిగత జీవితాన్ని మీతో పంచుకోనందుకు క్షమించండి. విడాకులు వచ్చే వరకూ నా సినిమాలు ఏవీ విడుదల కావు. అప్పటి వరకూ నేను కూడా నటించలేను. నాకు జరిగిన అవమానాలు ఇక భరించడం నా వల్ల కాదు. నన్ను ఇబ్బంది పెట్టాలని చూసేవారు ఆపేవరకూ నేను నటించలేను. ఆఫీసులోనే ఉంటాను. రండి.. ఎంతగా ఇబ్బందిపెడతారో పెట్టండి. ఇకపై నేను మౌనంగా ఉండాలని అనుకోవడం లేదు అంటూ ఎమోషన్ అయ్యారు. నాకు విడాకులు వస్తాయా.. రావా అనేది పక్కన పెడితే నాపై జరుగుతోన్న ట్రోలింగ్ నన్ను బాధిస్తోంది. నా కెరీర్‌లో 95 శాతం చిత్రాలు హిట్. ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చా. మహిళల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశా. అలాంటి నాపై ఎన్ని నిందలు వేస్తున్నారు. నా పిల్లలకు మంచి భవిష్యత్తు ఉండాలని నేను లక్షలు పెట్టివాళ్లను చదివించాను. వాళ్లపై నాకున్న ప్రేమ గురించి ఎవరికీ ఏమీ తెలియదు. నాకు ప్రేమలేదని రాసేస్తున్నారు. అవి ఎంత బాధిస్తోయో మీకేం తెలుసు అని బాధపడ్డారు. కేవలం ట్రోలింగ్ కారణంగానే తన స్నేహితురాలు కెనీషాను కోల్పోయానని అన్నారు. ఆమె ఎన్నో వేధింపులు ఎదుర్కొందన్నారు. ఇక తన వ్యక్తిగత జీవితంలో అడ్డంకులు అన్నీ తొలగిపోయిన తర్వాత కచ్చితంగా నటిస్తానని రవిమోహన్ చెప్పారు.

క్రమశిక్షణ కలిగిన నటుడు విజయ్: మాళవిక

కోలీవుడ్ అగ్ర కథానాయకుడు, తమిళనాడు సీఎం విజయ్‌పై నటి మాళవిక మోహనన్ ప్రశంసలు కురిపించారు. విజయ్‌తో కలిసి మాస్టర్ సినిమాలో నటించిన ఆమె ఆయనతో తనకున్న స్నేహం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆ షూటింగ్‌లోనే విజయ్‌ను తొలిసారి కలిసినట్లు చెప్పారు. మాస్టర్' సినిమా మొదటిరోజు షూటింగ్‌లోనే చాలా కష్టమైన సీన్ చేయాల్సి వచ్చింది. నా డైలాగ్స్ మీదే దృష్టిపెట్టాను. ఆయన మాత్రం ఎలాంటి కష్టమైన సీన్‌లో నటించాల్సి వచ్చినా చాలా ప్రశాంతంగా ఉంటారు. ప్రతి విషయాన్ని గమనిస్తూ పూర్తిగా పని పైనే ఫోకస్ చేస్తారు. చాలా సరదాగా ఉంటారు. ఎప్పుడు అవసరం వచ్చినా ఫోన్ చేయగలిగే స్వేచ్ఛ ఇచ్చారు. అంత పెద్ద స్టార్ అయినప్పటికీ అలా అందుబాటులో ఉండడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. విజయ్ క్రమశిక్షణ తనపై ప్రభావం చూపిందని ఆమె అన్నారు. 'మోహన్‌లాల్, రజనీకాంత్, విజయ్ లాంటి సీనియర్ నటుల సినిమాల్లో పనిచేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. ఉదయం 7 గంటలకు కాల్‌షీట్ ఉంటే 6:55కే సెట్స్‌లో ఉంటారు. అలాంటి వారి వల్ల నిర్మాతలకు డబ్బు వృథా కాదు అని తెలిపారు. 'మాస్టర్' సినిమాలో విజయ్‌తో కలిసి డ్యాన్స్ చేసే అవకాశం రాలేదని సరదాగా ఇప్పటికీ ఆయనతో చెబుతుంటానని మాళవిక నవ్వుతూ చెప్పారు.

రవితో రిలేషన్స్ వదులుకుంటున్నా

ట్రోల్స్ భరించలేక..చెన్నై వదిలి వెళుతున్నా

గాయని కెనీషా సుదీర్ఘ పోస్ట్

తమిళ నటుడు జయం రవి (రవి మోహన్)తో రిలేషన్‌లో ఉన్నట్లు వస్తోన్న వార్తలపై కెనీషా స్పందించారు. రవితో తన రిలేషన్‌కు ముగింపు పలికినట్లు పరోక్షంగా చెప్పారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఈ వార్తలతో తీవ్ర మనస్తాపానికి గురయ్యానని చెప్పిన ఆమె.. చెన్నై వదిలి వెళ్లిపోతున్నట్లు తెలిపారు. తనకెంతో ఇష్టమైన సంగీతాన్ని కూడా వదులుకుంటున్నట్లు చెప్పారు. ఇన్‌స్టా ఖాతాను డిలీట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే నేను ఎన్నోసార్లు చెప్పాల్సిన దానికంటే ఎక్కువే చెప్పాను. ఈ కథలోకి నేను ఎంతో ప్రేమతో అడుగుపెట్టాను. కానీ ఇప్పుడు నిశ్శబ్దంతో వెనుదిరుగుతున్నాను. కొన్నిసార్లు ప్రపంచం మొత్తం అహంకారాలు, అవాస్తవ కథనాలతో నిండిపోతుంది. అక్కడ మంచితనానికి చోటు కూడా ఉండదు. అలాంటి పరిస్థితుల్లో ప్రేమ కూడా భారంగా మారుతుంది. ఒక మనిషిని రక్షించే ప్రయత్నంలో నేను చాలా కోల్పోయాను. కానీ నాకు ఇప్పుడు ఒక విషయం స్పష్టంగా అర్థమైంది. ప్రదర్శనలకే ప్రాధాన్యమిచ్చే ఈ లోకంలో మంచితనానికి విలువ లేదని అన్నారు. అతడు ఇక పూర్తిగా మీవాడే'. దీనిపై ఇక ఎలాంటి వివరణలు ఇవ్వను. ఇకపై నేను యుద్ధాలు చేయలేను. పోరాడనూ లేను. మంచి వ్యక్తులకు జీవించడానికి ఒక అవకాశం ఇవ్వాలని అనుకోవడం, వారికి అండగా నిలబడాలని ముందుకురావడం నా అమాయకత్వం. కానీ ఈ ప్రపంచం కేవలం అబద్దాల కోరులు, మాయగాళ్లతో నిండిపోయింది. నేను అతడిని పూర్తిగా వదులుకుంటున్నాను. అలాగే, ఇప్పటివరకూ తీసుకున్న బాధ్యతలన్నింటి నుంచి వైదొలుగుతున్నా. ఈలోకంలో త్యాగాలు చేసిన జీవితంలోని నిజాల కంటే.. భావోద్వేగాలతో అల్లిన కథలనే జనం నమ్ముతారు. మొత్తానికి మీరు కోరుకున్నదే జరిగిందని అంటూ నేను ఓడిపోయాను. చెన్నై వదిలి వెళ్లిపోతున్నాను. నా సంగీతాన్ని, నా థెరపీని, నా జీవితానికి సంబంధించిన ప్రతిదాన్ని వదిలేస్తున్నాను. తన భార్య ఆర్తి నుంచి విడిపోతున్నట్లు రవిమోహన్ 2024లో ప్రకటించారు. ఆ క్రమంలోనే.. గాయని కెనీషాతో రిలేషన్‌షిప్‌లో ఉన్నారంటూ రూమర్స్ వచ్చాయి.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434